బీసీ సెల్ అధ్యక్షునిగా బెల్లాన

విశాలాంధ్ర –చీపురుపల్లి :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షునిగా చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన బెల్లాన త్రినాధరావు నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు త్రినాధరావుకు చేరాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలకు గతంలో చీపురుపల్లి నియోజకవర్గం అధ్యక్షునిగా త్రినాధరావు సేవలు అందించారు. బెల్లాన త్రినాథ్ తాజాగా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

విజయవంతంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -రాజాం:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని డిసెంబరు నెల మూడో శనివారం రాజాం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజాం మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా స్థానిక రైతు బజారు మరియు ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పర్యావరణ నిర్వహణను క్రమబద్ధంగా అమలు చేస్తే అభివృద్ధి అవకాశాలు సహజంగానే మన వైపు వస్తాయని కమిషనర్ పేర్కొన్నారు.అలాగే నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానేయాలని, ప్రతి ఒక్కరూ చెట్లు నాటుతూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం, డిసెంబరు 21వ తేదీన జరుగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం రాజాం పట్టణంలో కూడా నిర్వహించబడుతున్నందున, ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, వికాస తరంగిణి రాజాం అధ్యక్షులు పైడి రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ యోగ గురువులు రమణమూర్తి (బుస్కీ మాస్టారు) పెంకి చైతన్య కుమార్, ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు, రాజాం రోటరీ క్లబ్ సభ్యులు, తోపుదు బండ్ల వర్తక సంఘం గ్రంధి గోపి, మున్సిపల్ మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చేగొండి ప్రసాద్, మెప్మా , సీఓలు, ఆర్పీలు, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ సెక్రటరీలు, రైతు బజారు వర్తకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో శుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం మరింత పెరిగిందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి శిక్ష

14 వేలు జరిమానా లేదా 3 నెలలు జైలు

విజయనగరం 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్:విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను 2024 సం.లో నమోదైన రోడ్డు ప్రమాద కేసులో నిందితుడు విజయనగరం పట్టణం వి.టి.అగ్రహారంకు చెందిన నక్క గణేష్ (25 సం.లు)కు విజయనగరం స్పెషల్ మొబైల్ కోర్టు కం 2వ అడిషనల్ సివిల్ న్యాయమూర్తి పి.బుజ్జమ్మ రూ.14,000 లు జరిమానా లేదా లేదా 3 నెలలు జైలు శిక్ష విధించారని విజయనగరం 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం పట్టణం కలెక్టర్ కార్యాలయం సమీపంలో తే.25.04.2024న గుర్తుతెలియని వ్యక్తి (65-70 సం.లు)ని ఒక బొలెరో వాహనం ఢీకోట్టగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఆ ప్రాంతానికి చెందిన విఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. దర్యాప్తు సమయంలో 1వ పట్టణ పోలీసులు సాంకేతికతను వినియోగించి ఆ బొలెరో వాహనంను కనిపెట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. విజయనగరం పట్టణం వి.టి.అగ్రహారంకు చెందిన నక్క గణేష్ (25 సం.లు) వాహనంతో గుద్ది వ్యక్తి మరణానికి కారణం అయ్యాడని రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ మొబైల్ కోర్టు కం 2వ అడిషనల్ సివిల్ న్యాయమూర్తి పి.బుజ్జమ్మ గారు రూ.14,000 లు జరిమానా లేదా 3నెలలు జైలు శిక్ష విధించారని సిఐ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఎపిపి వి.విజయ లక్ష్మి వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన ఎస్ఐ ఎ.నరేష్, కోర్టు కానిస్టేబుల్ డి.శ్రవంతిని ప్రత్యేకంగా అభినందించారు.

'ముస్తాబు'తో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం

ఎమ్మెల్యే కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి:క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వల్లనే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారు కేవలం చదువులోనే కాదు, క్రమశిక్షణ వ్యక్తిగత పరిశుభ్రతలోనూ ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ముస్తాబు' కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమం అన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై, వారికి ఆరోగ్యం మరియు శుభ్రత పట్ల అవగాహన కల్పించారు.స్వయంగా ఎమ్మెల్యే కళావెంకటరావు విద్యార్థుల దగ్గరకు వెళ్లి, వారి గోళ్ళు, జుట్టు మరియు దుస్తుల శుభ్రతను పరిశీలించి, తగు సూచనలు చేశారు.నిత్యం స్నానం చేయడం, గోళ్లు కత్తిరించుకోవడం వంటి చిన్న చిన్న అలవాట్లే పెద్ద వ్యాధులను దూరం చేస్తాయని విద్యార్థులకు వివరించారు.శుభ్రమైన ఉపాధి మరియు క్రమశిక్షణ కలిగిన జీవనశైలి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు.మన్యం జిల్లాలో విజయవంతమైన ఈ మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగాఎమ్మెల్యే కళావెంకటరావు గారు ధన్యవాదాలు తెలిపారు.చదువుతో పాటు క్రమశిక్షణ తోడైనప్పుడే విద్యార్థులకు సమాజంలో గౌరవం లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ హేమ సుందర్, తాసిల్దార్ డి ధర్మరాజు, ఎంపీడీవో సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు, కే త్రిమూర్తుల రాజు, ముల్లు రమణ,జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, కోట్ల కృష్ణ, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా, హారతి సాహూ, కళాశాల ప్రిన్సిపల్ ఏ రాణి శ్రీ, కళాశాల సిబ్బందివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

యంత్రాల నూర్పుతో రైతుకు ఖర్చు తగ్గింపు లాభం పెంపు

కూలీల కొరతకు చెక్

రెండున్నర గంటల్లోనే ఒక ఎకరా నూర్పు పూర్తి

తక్షణమే మార్కెట్‌కు చేరుతున్న ధాన్యం

విశాలాంధ్ర -వేపాడ:వ్యవసాయ రంగంలో యాంత్రిక విప్లవం రైతుల పాలిట వరంగా మారుతోంది.కూలీల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు వరి నూర్పు యంత్రాలు ఊరటనిస్తున్నాయి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగు పనులు సకాలంలో పూర్తవుతూ,ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇంతకుముందు వరి నూర్పు అంటే కూలీల కోసం రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి ఉండేది. ఒక ఎకరా వరి నూర్పుచేయాలంటే15మందికిపైగాకూలీలు,అవసరమై ,రోజంతా,సమయం ఖర్చు కావడంతో పాటు భారీ వ్యయం తప్పేది కాదు. అయితే ప్రస్తుతం యంత్రాల నూర్పుతో కేవలం రెండున్నర గంటల్లోనే ఒక ఎకరా వరి నూర్పు పూర్తి,అవుతుండటంతో రైతులపై ఉన్న ఆ ర్థి క భారం స్పష్టంగా తగ్గుతోంది.యంత్రాల ద్వారా నూర్పు చేసిన ధాన్యం వెంటనే అమ్మకానికి సిద్ధంగా ఉండటంతోఆలస్యంలేకుండామార్కెట్‌కు,తరలించగలుగుతున్నారు.దీనివల్ల రైతులకు తక్షణ నగదు అందుతూ పెట్టుబడులఒత్తిడితగ్గుతోంది.కూలీలసంఖ్యతగ్గినాపనులువేగంగా,సమర్థవంతంగాపూర్తవుతుండటంతో యాంత్రికవ్యవసాయంపైరైతులవిశ్వాసంపెరుగుతోంది .వ్యవసాయ రంగంలో యాంత్రికరణ మరింత విస్తరిస్తే కూలీల కొరత సమస్య శాశ్వతంగా తీరడమే కాకుండా రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు.ఆధునిక యంత్రాలు రైతు జీవితంలో కొత్త ఆశలనునింపుతున్నాయని వ్యవసాయ రైతులు చెబుతున్నారు.

బందీలుగా ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు భరోసా

విశాలాంధ్ర -భోగాపురం: బతుకుతెరువు కోసం సముద్రంలోకి వెళ్లి బంగ్లాదేశ్ జలాల్లో అనుకోకుండా బందీలుగా మారిన తొమ్మిది మంది మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయి. బందీలుగాఉన్న మత్యకారులు వాట్సాప్ ద్వారా తమ బాధను తెలియజేసిన విషయం మరింత కలచివేసిందని కుటుంబాలు పేర్కొన్నాయి తమవాళ్లు ఎప్పుడు తిరిగివస్తారో తెలియక కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఎదుట తమ గోడును వెల్లడించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, మత్స్యకారులను క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతి కుటుంబానికి 5,000 రూపాయల నగదు, బియ్యం ప్యాకెట్ అందజేశారు. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే బందీలుగా ఉన్న మత్స్యకారులను స్వదేశానికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మరల మత్యకారుల కుటుంబాలు ఆందోళనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని అన్నారు. బందీలుగా ఉన్న మత్యకారులును కూటమి ప్రభుత్వం త్వరగా క్షేమంగా స్వదేశానికి తీసుకువస్తుందని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కు అవార్డులు పంట

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: వాన విక్లబ్స్ ఇంటర్నేషనల్ వార్షిక సమావేశం (ఐకాన్)లో విజయనగరం జిల్లా క్లబ్ కు 32 అవార్డులు వచ్చినట్లు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆత్మకూరి సతీష్ తెలిపారు. క్లబ్స్ ద్వారా సమాజ సేవా కార్యక్రమంలు పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సులు, విద్య,వైద్యం,వివాహం మొదలగు కార్యక్రమంలు చేయుటలో శ్రద్ధ చూపిన క్లబ్స్ కు అవార్డులు ప్రకటించినట్లు సతీష్ చెప్పారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన వార్షిక సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ జిల్లా క్లబ్ కు అవార్డులు అందజేశారు. అవార్డులు విభాగంలో క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా విజ్జపు విజయ్ కుమార్, బెస్ట్ రీజియన్ చైర్మన్లు ఏ.వి.కృష్ణారావు, డిమ్స్ రాజు, రీజియన్ సెక్రటరీ రత్నారావు, జోన్ చైర్మన్ మాటూరు శ్రీనివాసరావు తదితరులకు అవార్డులు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ అవార్డులతో మా భాద్యత మరింత పెరిగిందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే కోళ్ల. లలిత కుమారి అన్నారు. శనివారం మండలకేంద్రంలోనిపార్టీక్యాంపుకార్యాలయంలో మండల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు, పింఛన్లు, ఇండ్ల స్థలాలు, విద్యుత్తు, వీధి కాలువలు, రోడ్లు ఇతర సమస్య లు మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని కొన్ని సమస్య లకు అక్కడికక్కడే పరిష్కారాలు జరిగాయని మరికొన్ని సంబంధిత అధికారులకు పంపించి తక్షణ పరిష్కారం జరిగేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పిఎ సి ఎస్ చైర్మన్ జిఎస్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్ లో 100 డేస్ యాక్షన్ ప్లాన్ పరిశీలన

విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలి

స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ :మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా 10వతరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100డేస్‌యాక్షన్‌ప్లాన్‌నిర్వహణనుపరిశీలించారు.ఈసందర్భంగా విద్యార్థులతో సమావేశమై మాట్లాడుతూ, ఈ యాక్షన్ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని,ఉపాధ్యాయులు అందిస్తున్నమార్గనిర్దేశాన్నిసద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణతెలిపారు.ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులుబిపిఏరాజు,ఎంపీడీఓసిహెచ్.సూర్యనారాయణ, సర్పంచ్ మురిపిండి గంగరాజు, సచివాలయ సిబ్బంది, సిఆర్ఎంటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేపాడ :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీజాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వేపాడలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గు బాబు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు వేపాడలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టనున్నారు.అనంతరం ఎస్.కోట దేవి గుడి జంక్షన్ వద్ద, శృంగవరపుకోట ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో మండలంలోని ముఖ్య నాయకులు, ఎంపీపీ, జడ్పీటీసీ,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీకార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు అందరూపాల్గొనికార్యక్రమాలనువిజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో తహశీల్దార్ అరుణ కుమారి

విశాలాంధ్ర-మెంటాడ:మెంటాడ మండలం మెంటాడ గ్రామంలో మూడో శనివారం సందర్భంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ అరుణ కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామాల్లో కాలువల్లో పూడికలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు తడిపొడి చెత్తను వేరుచేసిసిబ్బందికిఅందించాలనిసూచించారు.పూర్వకాలంలో ప్రజలు కోనేరులలోని నీటిని నేరుగా తాగినప్పటికీ అనారోగ్యాలు దరిచేరలేదని, ప్రస్తుతం పరిశుభ్రమైన నీటిని కూడా కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడంలేదని అన్నారు.ప్రజల్లో చైతన్యం

వచ్చేవరకు పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడే అవకాశాలు లేవని, ప్రజలు అప్రమత్తం కాకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సిబ్బందికి సూచిస్తూ, ప్రజలను నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శన్, డిప్యూటీ జీఎస్‌డబ్ల్యూఎస్ సోమేశ్వరరావు, ఏపీఓ చిన్నప్పయ్య, ఏఎన్ఎం సంతోషి, వెలుగు కార్యాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదాయ వనరుల పెంపుపై మండల స్థాయి శిక్షణ

విశాలాంధ్ర-వేపాడ : గ్రామ పంచాయితీల స్వంత ఆదాయ వనరులను పెంపొందించే దిశగా సాంకేతిక వ్యూహాలపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలకు నిరంతర ఆదాయం వచ్చే మార్గాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మార్కెట్ వేలం పాటల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడం, కొబ్బరి చెట్లు మరియు ఇతర ఆదాయం వచ్చే చెట్లను నాటి వాటి ద్వారా ఆదాయం పొందడం,వాణిజ్య భవన సముదాయాల నిర్మాణం ద్వారా అద్దె ఆదాయం సమీకరించడం, ఇంటి పన్నుల సమర్థవంతమైన వసూలు ద్వారా గ్రామపంచాయితీల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ ఎస్.రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు స్వయం ఆదాయ వనరులపై దృష్టి సారిస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టవచ్చని సూచించారు.శిక్షణలో పాల్గొన్న అధికారులు సూచించిన మార్గాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎం పీ పీ పీరుబండి హైమావతి

అంగన్వాడి కేంద్రాల్లో మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర- గంట్యాడ: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా గంట్యాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న రామవరం రెండవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఎంపీపీ పీరు బండి హైమావతి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరిది బాధ్యత అన్నారు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటితే అక్కడున్న పరిసరాలు కూడా ఆహ్లాదకరంగా ఉండి అంగన్వాడి చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు.అలాగే ప్రతి ఇంటిలో కూడా మొక్కలు మొక్కల నాటి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగించాలని తెలిపారు. సిడిపిఓ ఉమాభారతి మాట్లాడుతూ ఖాళీ స్థలం ఉన్న ప్రతి అంగన్వాడి కేంద్రంలో జామ, బొప్పాయి, మునగ, కరివేపాకు వంటి మొక్కలతోపాటు తోటకూర, గోంగూర, బచ్చలి, కూరగాయల పాదులు వేయాలన్నారు. మంచి ఆహారం కావాలంటే ప్రతి ఒక్కరూ తోటల పెంపకాన్ని నిర్వహించాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం ద్వారానే గ్రామాలు ఆహ్లాదకరంగా ఉంటాయన్నారు. అనంతరం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీరుబండి పద్మ ,సూపర్వైజర్ అనురాధ, మహిళా సంరక్షణ కార్యదర్శి శైలజ , అంగన్వాడీ కార్యకర్తలు నాగవేణి ,సత్యవతి, ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ :ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవంలో భాగంగా శనివారం విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ ,ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ విదానాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ధరలలో అందిస్తున్నటువంటి కార్గో సేవలతో పాటు కార్గో డోర్ డెలివరీ మాసోత్సవం డిసెంబర్ 20వ తేదీన మొదలై జనవరి 19 తేదీ వరకు జరుగుతోంది. ఈ నెల రోజులు ప్రయాణికులు వారి బంధువులకి మిత్రులకి శ్రేయోభిలాషులకి వారికి నచ్చిన. పిండివంటలు ,బహుమతులు ,మరి ఎటువంటి డోర్ డెలివరీ వస్తువులనైనా సరే తక్కువ ధరలతోవారికి నచ్చిన పట్టణాలకి కేవలం 24 గంటల్లో 50 కేజీల వరకు ,పది కిలోమీటర్ల దూరం వరకు ఈ డోర్ డెలివరీ కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస రావు,అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ర, స్టేషన్ మేనేజర్ సత్యనారాయణ మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-రాజాం:రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ ఏ. రామచంద్రరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు అల్పాహారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహార నాణ్యత, రుచి, శుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొన్ని సందర్భాల్లో క్యాంటీన్ సిబ్బంది భోజనం కోసం వచ్చిన వారితో దురుసుగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని కమిషనర్ తెలిపారు. ఇలాంటి ప్రవర్తన పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ప్రజలతో మర్యాదగా, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించిన కమిషనర్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికీ సమయానికి ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు శుభ్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు ఉపయోగపడే అన్న క్యాంటీన్ సేవలు మరింత మెరుగ్గా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -గజపతినగరం: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈనెల నేడు ఆదివారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో ఉదయం 9:30 గంటలకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ చేసే కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -విజయనగరం : నగరంలోని 30 వ నెంబర్ సచివాలయాన్ని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో శనివారం సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మూమెంట్ రిజిస్టర్ లను గమనించారు. కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ వసూళ్లను ముమ్మరం చేయాలని అడ్మిన్ కార్యదర్శులకు ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయానికి రెవెన్యూ వసూళ్ల లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. అనంతరం దీర్ఘకాల బకాయిలు ఉన్న ఇళ్లకు రెడ్ నోటీసులు అందజేశారు. నీటి చార్జీలు బకాయి ఉన్న వాటికి నోటీసులు అందించారు. అప్పటికీ పన్నులు చెల్లించకపోతే కులాయి కనెక్షన్లు తొలగించి వేస్తామని స్పష్టం చేశారు.

గ్రీన్ అంబాసిడర్లకు చెత్త బండ్లు పంపిణీ

విశాలాంధ్ర-మెరకముడిదాం:మెరకముడిదాం పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రీన్ అంబాసిడర్లకు చెత్త బండ్లు ను మండల ఉపాధ్యక్షులు హరిబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి కే ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ చెత్త బండ్లు సక్రమంగా వినియోగించి, ఎండా వానల్లో బండ్లను ఆరుబయటవదిలేయకుండా సక్రమంగా భద్రపరచాలని అలాగే ఎప్పటికప్పుడు బాగు చేసుకోవాలని అంబాసిడర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, సర్పంచ్ ప్రతినిధి కె ఎస్ ఆర్ కె ప్రసాద్ (రాము) పంచాయతీ కార్యదర్శి అరుణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఏబీ చారిటబుల్ ట్రస్ట్ వితరణ

విశాలాంధ్ర-విజయనగరంకంటోన్మెంట్ : వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏబీ చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సూచనలతో 14 డివిజన్ లో స్వామి వివేకానంద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మూడు సీలింగ్ ఫ్యాన్లు మూడు ట్యూబ్లైట్లు నాలుగు నాలుగు వందల మందికి బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎంఎస్ స్వరూప్, స్థానిక కార్పొరేటర్ ఎస్ వి వి రాజేష్, ఇసరపు శ్రీనివాసరావు, కనకాల సంతోష్, గవిడి తేజ, కెల్లా శ్రీనివాసరావు, బోనం సాయి రమేష్, నాగేశ్వరరావు, శ్రీను, కొండేటి జీవన్ పాల్గొన్నారు.

భీమసింగి వేణుగోపాలునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జామి : మండలంలోని పాత భీమసింగి గ్రామంలో ఉన్న పురాతన శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో స్వామికి ధనుర్మాస పూజలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతీ రోజూ పూజలుతోపాటు గ్రామస్థులంతా కలిసి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించేందుకు ఈకార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని గ్రామ నేత మజ్జి హరికృష్ణ తెలిపారు. అందరి సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో మెంటాడ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మెంటాడ : జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో మెంటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. "డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమర్థవంతమైన మరియు వేగవంతమైన కేసుల పరిష్కారం" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో ఇంగ్లీషు మీడియం విభాగంలో తాడ్డి దీక్షిత ప్రథమ స్థానాన్ని, తెలుగు మీడియం విభాగంలో దామిశెట్టి వైష్ణవి ద్వితీయ స్థానాన్ని సాధించారు. మండల స్థాయిలో ఎంపికైన వీరు శనివారం విజయనగరం సంస్కృత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రఘురాం తెలిపారు. ప్రథమ స్థానానికి రూ.5,000 నగదు బహుమతి, ద్వితీయ స్థానానికి రూ.3,000 నగదు బహుమతి అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంగ్లీషు మీడియంలో ప్రథమ స్థానాన్ని సాధించిన తాడ్డి దీక్షిత ఈ నెల 23న అమరావతిలో జరిగే రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీల్లో పాల్గొననున్నట్లు గైడ్ టీచర్ అన్నపూర్ణ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను ఉప విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి కె. మోహనరావు, ఎం.ఇ.ఒ. వర్మతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర - మెంటాడ : మండలం మెంటాడ గ్రామంలో మూడో శనివారం సందర్భంగా "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ అరుణ కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామాల్లో కాలువల్లో పూడికలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు తడి%-%పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి అందించాలని సూచించారు. పూర్వకాలంలో ప్రజలు కోనేరులలోని నీటిని నేరుగా తాగినప్పటికీ అనారోగ్యాలు దరిచేరలేదని, ప్రస్తుతం పరిశుభ్రమైన నీటిని కూడా కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడంలేదని అన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చేవరకు పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడే అవకాశాలు లేవని, ప్రజలు అప్రమత్తం కాకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సిబ్బందికి సూచిస్తూ, ప్రజలను నిరంతరం అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శన్, డిప్యూటీ జీఎస్‌డబ్ల్యూఎస్ సోమేశ్వరరావు, ఏపీఓ చిన్నప్పయ్య, ఏఎన్ఎం సంతోషి, వెలుగు కార్యాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔదార్యం చాటుకున్న స్నేహితులు

మృతి చెందిన స్నేహితుడి పిల్లల పేరున రూ.1.21లక్షలు డిపాజిట్

విశాలాంధ్ర - వి.మాడుగుల : తమతో పాటు చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందటంతో ఆ కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి ఔదార్యం చాటారు. మాడుగులకు చెందిన సర్ని గిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో స్నేహితులందరు కలిసి పిల్లల పేరుపై రూ.లక్షా 21వేలు పోస్టాఫిసులో ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు. ఐదేళ్ల తర్వాత రూ.1.71లక్షలు ఆ కుటుంబానికి అందే విధంగా ఫిక్సిడ్ డిపాజిట్ చేసి పత్రాలను గిరి భార్య కోమలికి అందించారు. 2000-2001 పదో తరగతికి చెందిన విద్యార్థులు తన స్నేహితుడు కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం ఈ రోజుల్లో గొప్ప విషయంగా చెప్పాలి. అలాగే ఫిక్సిడ్ డిపాజిట్‌తో పాటు వారి అవసరాలకు రూ.5వేలు నగదును కూడా అందించారు. పిల్లలకు ప్రతీ నెలా ట్యూషన్ ఫీజు కూడా అందిస్తామన్నారు. పదో తరగతి పిల్లలు చదువు అయిన తర్వాత విశాఖ శ్రీచైతన్య కళాశాలలో చదివిస్తామని హామీ ఇచ్చారు. స్నేహితుడు మృతి చెందిన ప్పటికీ ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో ముందుకు వచ్చిన స్నేహితులను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్‌వి.రాజేష్, లెక్కల కుమార్, దంగేటి సత్యారావు, చల్లా మహేష్, పసుపురెడ్డి రమేష్, చైతన్య, కుక్కర సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల ఆర్టీసి బస్ స్టేషన్‌ను పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల ఆర్టీసి బస్ స్టేషన్‌ను పునః ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాడుగులకు చెందిన యువత శనివారం తాళ్లపాలెం వద్ద వినతిపత్రం అందజేశారు. అలాగే ప్రస్తుతం ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా కొత్తగా 40 అడుగుల రోడ్డు నిర్మాణం పూర్తిచ ఏయాలని కోరారు. ముఖ్య మంత్రి స్పందిస్తూ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు జామి హైస్కూల్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - జామి : రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బి.ధనుశ్రీ, కొత్తలి విద్యలు తయారు చేసిన ప్రాజెక్టు ఎంపికయింది. ఈనెల 18నవ విజయనగరంలోజరిగిన జిలా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఈప్రాజెక్టును రాష్ట్ర స్థాయిక ప్రదర్శనకు ఎంపిక చేసారు. ఈమేరకు జామి హైస్కూల్‌కు పేరు తెచ్చిన విద్యార్థులను వారికి గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులను హెచ్ఎం శేఖర్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కొత్తలి శ్రీను,తోటి ఉపాధ్యాయులు అంతా కలిసి ఘనంగా శనివారం సత్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎన్నో విజయాలను పాఠశాల విద్యార్థులు సాదించాలని ఆకాంక్షించారు. సైన్సు ఉపాధ్యాయుడు ఐ.అప్పారావు మాట్లాడుతూ రాబోయే నేషనల్ లెవెల్‌లో విజయాలను సాదిస్తామని ధీమాను వ్యక్తం చేసారు.

మాకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయండి

తాండ్రంగి, కొత్తూరు వాసుల వినతి

విశాలాంధ్ర - జామి : ఏళ్ళ తరబడి తమ గ్రామం మధుర గ్రామంగానే ఉంటోందని, పంచాయతీకి అవసరమైన జనాభా ఉన్న నేపథ్యంలో మాకు ప్రత్యేక పంచాయతీ కేటాయించాలని మండలంలోని తాండ్రంగి కొత్తూరు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే పలువురు పెద్దల వద్దకు వెళ్ళిన గ్రామస్థులు అందులో భాగంగా తాండ్రంగి గ్రామ సర్పంచ్ కరకవందన ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామస్థుల ఆవేదన విన్న పాలక వర్గం వారికి మద్దతుగా పంచాయితీ తీర్మాణం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక గ్రామ పెద్ద, వైసీపీ నేత కరక దశరథ్ మాట్లాడుతూ టి. కొత్తూరులో 600మందికి పైగా జనాభా వున్నారన్నారు. ఎన్నో ఏళ్ళగా వారు ప్రత్యేక పంచాయతీ కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. వారి కోరిక మేరకు గ్రామ సభ పెట్టి తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈగ్రామసభలో వేచలపు విజయ్‌కుమార్, రమేష్, సత్యనారాయణ, రొంగలి అప్పలనాయుడు, బండారు జగన్నాథం, బీల వెంకటరావు పాల్గొన్నారు.

పింఛన్ డబ్బులతో పరారైన డీఏ అరెస్ట్

రూ.70,500 స్వాధీనం... ఆండ్ర ఎస్ఐ కె.సీతారాం

విశాలాంధ్ర - మెంటాడ : మెంటాడ మండలం జయితి గ్రామంలో పింఛన్ డబ్బులతో పరారైన గ్రామ సచివాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ (డి.ఏ)ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆండ్ర ఎస్సై కె.సీతారాం తెలిపారు. జయితి గ్రామ పంచాయతీ సచివాలయంలో పనిచేస్తున్న డి.ఏ నెక్కల శ్రీను, గతనెల ఒకటో తేదీన పింఛన్‌దారులకు అందాల్సిన నగదును తన స్వంత అవసరాల కోసం వినియోగించుకొని పరారైనట్లు ఎంపీడీవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఆండ్ర ఎస్సై కె. సీతారాం మరియు సిబ్బంది శనివారం నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి రూ.70,500 నగదును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సీతారాం తెలిపారు. పింఛన్ డబ్బుల విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బాల్య వివాహాలతో వచ్చే అనర్థాలను తెలుసుకోవాలి

కేజీబీవీలో సీడీపీఓ అచ్యుత అవగాహన

విశాలాంధ్ర - జామి : బాల్య వివాహాలతో వచ్చే అనర్థాలను ముందుగా ప్రతీ ఒక్కరు అవగాహన చేసుకోవాలని ఎస్‌కోట ఐసిడిఎస్ సిడిపివో ఎ.అచ్యుత సూచించారు. బాల్య వివాహాల నివారణ కోసం చేపట్టిన 100రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కుమరాం కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసదస్సులో బాలికా విద్య ప్రాదాన్యతను, బాల్యవివాహాలతో వచ్చే అనర్థాలను, వ్యక్తి గత పరిశుభ్రత, హెల్ప్‌లైన్ నెంబర్లు వినియోగం వంటి అంశాలపై విద్యార్తులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిడిపివోతో పాటు సూపర్‌వైజర్ పి.రామయ్యమ్మ, ఎంఎస్‌కె పి. కృష్ణమ్మ, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల గుర్తింపు, ఆస్తుల పరిరక్షణపై శిక్షణ : ఎంపీడీఓ సుదర్శన్

విశాలాంధ్ర - మెంటాడ : గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను గుర్తించి వాటిని సమర్థ వంతంగా వినియోగించు కోవడంతో పాటు గ్రామ పంచాయతీ ఆస్తుల పరి రక్షణ సామర్థ్యాలను పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని మెంటాడ మండల యం.పి.డి.ఓ పప్పు సుదర్శన్ తెలిపారు. మెంటాడ మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఆర్.జి.ఎస్.ఏ-ఏ.ఏ.పీ 2025 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు స్థిరమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయ వనరులు పెంచుకుంటే అభివ ృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఓ విమల కుమారి, డిప్యూటీ జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సోమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు ఎల్.ముత్యాలునాయుడు, జి.కృష్ణ, వి.రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వి.ఆర్.ఓలు, మహిళా పోలీసులు, సిబ్బంది హాజరై శిక్షణ పొందారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని ఈ సందరరేగా యం.పి.డి.ఓ పప్పు సుదర్శన్ సూచించారు.

ఈనెల 21న పోలియో చుక్కల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - సబ్బవరం : దేశవ్యాప్తంగా జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 ఆదివారం నిర్వహిస్తున్న పోలియో చుక్కలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక పిహెచ్సి ప్రధాన వైద్యాధికారి ఎస్.ఎన్.ఆర్ చక్రవర్తి కోరారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న పోలియో చుక్కల కార్యక్రమం నిర్దేశించిన పోలియో కేంద్రాలలో వేయడం జరుగుతుందని అన్నారు.మండలంలోని ఐదు సంవత్సరాల లోపు గల పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని 8,666 మంది పిల్లలు కు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. దీని కోసం 63 పోలియో బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు పరివేక్షణకు ఆరు రూట్ల ద్వారా వ్యాక్షిన్ అందజేయడం మరియు పరివేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే రెండు మొబైల్ టీములు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ప్రభుత్వ ఆస్పటల్ నందు బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, భాగస్వాములై పనిచేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి 280 మంది సభ్యులతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

పశువైద్యాధికారుల సంఘం ఎన్నికలు నిర్వహణ

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : అనకాపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో వైద్యాధికారుల సమక్షంలో జిల్లా పశువైద్యాధికారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో బుచ్చయ్యపేట మండలానికి చెందిన రాజాం పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ బగాది రాము జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా వాడ చీపురుపల్లి వశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా,నర్సింగబిల్లి పశువైద్యాధికారి డాక్టర్ అలోస్సో జార్జ్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందరరేగా డాక్టర్ బగాది రాము మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మరియు శాఖాధికారుల సహకారంతో జిల్లా లోని సమస్యలపై ద ృష్టి పెట్టి గ్రామీణ పాడి రైతులకు ఉన్నత సేవలు అందజేసేందుకు,తద్వారా రాష్ట్ర పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహనరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సజ్జ శ్రీనివాస్ మరియు డాక్టర్ కీర్తి రామకృష్ణ తదితరులు అధ్యక్షులుగా ఎన్నికైన బగాధి రామును శాలువాతో సత్కరించి అభినందించారు.